
సోమేశ్వరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ ఆరిఫ్ తదితరులు


కేశవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉండమట్ల తదితరులు


అంగరలో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న కపిలేశ్వరపురం మండల నాయకులు


పసలపూడిలో వైఎస్ జయంతి వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు


రామచంద్రపురం రక్తదాన శిబిరంలో స్వయంగా రక్తదానం చేస్తున్న సూర్యప్రకాశ్

నిను మరువలేము రాజన్నా..

- అపర భగీరథుడికి నీరాజనం
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు
- వాడవాడలా వేడుకగా జయంతి
- వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

రాయవరం: అపర భగీరథుడు, ఆరోగ్య ప్రదాత, సంక్షేమ శేఖరుడు, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి వాడవాడలా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనాలు పలికారు. నిను మరువలేము రాజన్నా..అంటూ ఘన నివాళలర్పించారు. రాయవరంలో మంగళవారం దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.

స్థానిక కూడలి వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టరు తేతల సుబ్బరామారెడ్డి, సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీపీ నాడు వెంకటరమణ, తమలంపూడి గంగాధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు పడాల కమలారెడ్డి, మంతెన అచ్యుతరామ రాజు, కొల్లి రాంబాబు తదితరులు కేక్ కట్ చేసి, వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పసలపూడిలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, సర్పంచ్ కడలి పద్మావతి, సొసైటీ మాజీ అధ్యక్షుడు చింతా రామ్మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు పోతంశెట్టి సత్తిబాబు తదితరులు వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. మాచవరంలో వైఎస్ విగ్రహం వద్ద సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి తదితరులు జయంత్యుత్సవంలో పాల్గొన్నారు. వి.సావరంలో ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి తదితరులు వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.


ఏడిదలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


మండపేటలో అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి తదితరులు

మహానేత చిరునవ్వు చిరస్థాయిగా..

కపిలేశ్వరపురం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపునందుకుని నియోజకవర్గంలోని మండపేట పట్టణం, రూరల్ మండలంలోని 12 గ్రామాలు, కపిలేశ్వరపురం మండలంలోని 19 గ్రామాలు, రాయవరం మండలంలోని 12 గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్ర పటాలు వద్ద నివాళి అర్పించారు.

మండపేట పట్టణంలో..

మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని 30 వార్డుల్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజారత్న సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. చైర్‌పర్సన్ దుర్గారాణి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ కార్యాలయంలో పేదలకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ కుడిపూడి భవాని, బోడే శ్రీకృష్ణ, కౌన్సిలర్ మెండు భవాని, మురళి, ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ అలీఖాన్ బాబా పాల్గొన్నారు.

మండపేట రూరల్ గ్రామాల్లో...

రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూలం వెంకన్నబాబు, సీనియర్ నాయకులు అడబాల బాబ్జి, జిల్లా కార్యదర్శి కొప్పిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళి అర్పించారు. ఏడిదలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, జెడ్పీటీసీ కుడుపూడి భవాని, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం నివాళి అర్పించారు. పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వైఎస్సార్‌ను గుర్తు చేసుకున్నారు.

కపిలేశ్వరపురం మండలంలో..

మండలంలోని అంగరలో మండలంలోని 19 గ్రామాల నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సీనియర్ మండల నాయకులు గూటం సత్యనారాయణ, సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు తదితరులు కేక్ కట్ చేసి వైఎస్సార్ సంక్షేమ పాలనను వివరించారు. పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్ర పటాలు వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలివెల మధు, గుడిమెట్ల రాంబాబు, ప్రగడ అర్జునరావు, పాలింగి కిశోర్, శ్రీనివాస్, పసలపూడి శ్రీనివాస్, కట్టా మురళి పాల్గొన్నారు.


మండపేట రాజారత్న సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


తోటపేటలో మహానేతకు నివాళి అర్పిస్తున్న వైద్యుడు సత్యనారాయణ

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైఎస్సార్

- మహానేతకు ఘన నివాళి
- పండగలా జయంతి వేడుకలు

రామచంద్రపురం: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలను అందించి ప్రజల గుండెల్లో తన పాలనతో చెరగని ముద్ర వేశారని, రైతు కష్టాన్ని తన కష్టంగా భావించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుని రాష్ట్రంలోని రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద, అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహాలకు సూర్యప్రకాశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్‌తో కలసి సూర్యప్రకాశ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో సూర్యప్రకాశ్ స్వయంగా రక్తదానం చేశారు. పార్టీ యువజన విభాగానికి చెందిన నాయకులు నేతలు, పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పేదల కష్టం తెలిసిన నాయకుడిగా, వారి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని వైఎస్సార్ పాలించారన్నారు. జెడ్పీటీసీ సభ్యులు మేర్నీడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీలు అంబటి భవాని, పంపన నాగమణి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పార్టీ నాయకులు పెంటపాటి శ్రీను, పంచు గోవిందరాజు, పెట్టా శ్రీనివాసరావు, పంపన సుబ్బారావు, సత్తి శంకర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో..

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ ప్రధాన రహదారిలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఆయన జయంతిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ అలీషా, ఎంపీటీసీలు తుమ్మూరి సుబ్బలక్ష్మి, రెడ్నం సతీష్, పంపన ఏడుకొండలు, సర్పంచ్‌లు యల్లమిల్లి సతీష్‌కుమారి, అంబటి తుకారం, మహానేత విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో మహానేత వైఎస్సార్ దేవుడిలా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయ సాధనలో వైఎస్సార్ సీపీ శ్రేణులు కలసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు.

తోటపేటలో..

రామచంద్రపురం రూరల్: మండలంలోని తోటపేటలో గ్రామీణ వైద్యుడు పీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహానికి నియోజకవర్గ జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావుతో కలసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదల ప్రాణాలు కాపాడడానికి డబ్బులు అవసరం లేకుండా పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించి తెలుగు ప్రజల గుండెల్లో దేవుడిలా ఉండి పోయారన్నారు.


గొల్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వి.సుబ్బారావు


ద్రాక్షారామలో మహానేతకు నివాళి అర్పిస్తున్న సూర్యప్రకాశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు

కాజులూరులో..

కాజులూరు: తెలుగు రాష్ట్రాల్లోని పేదల మనసులో దివంగత సీఎం వైఎస్సార్ సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకటసుబ్బారావు అన్నారు. మండల గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని వాడవాడల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపాలెం వైఎస్సార్ జంక్షన్‌లో పార్టీ మండల కార్యదర్శి పోతురాజు బాబూరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా, తణుకువాడలో నియోజకవర్గ పార్టీ బీసీ సెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం, దుగ్గుదుర్రులో ఎంపీపీ మాత భారతి, కుయ్యేరులో ఎంపీటీసీ చీకట్ల సత్యనారాయణ, మొగలిపాలెం వైఎస్సార్ మందిరంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడి గనిరెడ్డి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండలంలోని పల్లిపాలెం, చేదువాడ, శలపాక, ఆర్యావటం, ఒంటితాడి, కాజులూరు శివారు ముత్యాలమ్మవేపచెట్టుపేట, తదితర గ్రామాల్లోనూ స్థానిక నాయకులు ప్రజలు పుట్టినరోజు కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో గొల్లపాలెం మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, నల్లమిల్లి ఈశ్వర్‌రెడ్డి, పోలినాటి సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సూర్యప్రకాశ్

క్లుప్తంగా

పశుగ్రాసం సాగుతో పాడి రైతులకు ప్రయోజనం

రాయవరం: పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పాడి పశువులకు అందించడం వలన పాడి రైతులు అధిక లాభాలు పొందే అవకాశముందని మాచవరం వెటర్నరీ డాక్టర్ ఎం.బిందు రైతులకు వివరించారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా సోమేశ్వరంలో పాడి రైతులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశుగ్రాస క్షేత్రాల సందర్శన, పశుగ్రాస రకాలు, వాటి సాగు, పశుగ్రాసాల ఉపయోగాలను డాక్టర్ బిందు వివరించారు. పశుగ్రాసాల సాగు, వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ


వెల్లలో కొబ్బరి మొక్క నాటుతున్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్

రామచంద్రపురం రూరల్: మొక్కల పెంపకం పర్యావరణ పరిక్షణకు దోహదం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. మండలంలోని వెల్ల గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.2.50 లక్షలతో 200 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

కాజులూరు: గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రజలు ప్రతి ఒక్కరూ పాటు పడాలని బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి అన్నారు. మంగళవారం వనమహోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ తిరుమలవేణి స్వచ్ఛందంగా 300 కొబ్బరి మొక్కలను గ్రామంలో స్థానికులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, మంచినీటి చెరువుగట్లపై విరివిగా కొబ్బరిమొక్కలు నాటడం ద్వారా అవి పెరిగి పెద్దవై వాతావరణ కాలుష్యం తగ్గించడమే కాకుండా భావితరాలకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెడతాయన్నారు.

ఎస్‌వీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం


ద్వారపూడిలో దాతల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న వైద్యులు

కపిలేశ్వరపురం (మండపేట): ద్వారపూడికి చెందిన సుంకర వెంకటరమణ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర వెంకట ప్రసన్నకుమార్ (నాని) ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అనపర్తికి చెందిన డాక్టర్ రమాదేవి ప్రారంభించారు. రాజమహేంద్రవరానికి చెందిన జక్కంపూడి బ్లడ్ బ్యాంక్, ధన్వంతరీ బ్లడ్ బ్యాంక్‌ల సహకారంతో 130 మంది దాతలు నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు హెల్మెట్లను అందజేశారు. 100 మందికి దుస్తులు పంపిణీ చేశారు. నిర్వాహకుడు నాని మాట్లాడుతూ తన తండ్రి సుంకర వెంకటరమణ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉప సర్పంచ్ తులా శేషారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు చిక్కాల శ్రీనివాసరావు, బాబ్జి, ప్రకాష్, దొరబాబు, పల్లా బాబు, పచ్చగడ్డ శ్రీను, రాజశ్రీ పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణమూర్తి మృతి



కపిలేశ్వరపురం: అంగర గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, ప్రముఖ వ్యాపారవేత్త దాసర లక్ష్మణమూర్తి (81) సోమవారం రాత్రి వృద్ధాప్యంతో మృతి చెందారు. ఈయన 25 ఏళ్లపాటు ఆర్యవైశ్య సంఘం అంగర శాఖ అధ్యక్షుడిగా పనిచేశారు. సుదీర్ఘకాలంపాటు సర్పంచ్‌గా పనిచేసిన తోరాటి అబ్బు పాలకవర్గంలో ఉప సర్పంచ్‌గా లక్ష్మణమూర్తి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. గ్రామంలో శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారం అందించారు. 13 ఏళ్లుగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఏటా అంగర, పడమర ఖండ్రిక గ్రామాలను సమన్వయం చేస్తూ కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేవారు. ఈయనకు కుమారులు దాసర ప్రభాకర సుబ్బారాయుడు (చినరాజా), పట్టాభిరామస్వామి ఉన్నారు. లక్ష్మణమూర్తి మృతికి అంగర, పడమర ఖండ్రిక గ్రామాల సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి పెద్దింశెట్టి రామస్వామి, మాజీ సర్పంచ్ సంకాబత్తుల స్వామికాపు సంతాపం వ్యక్తం చేశారు.

జేవీవీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక


జన విజ్ఞాన వేదిక రామచంద్రపురం రూరల్ మండల నూతన కార్యవర్గం

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం మండలం రూరల్ జన విజ్ఞాన వేదిక(జేవీవీ) నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు ద్రాక్షారామలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా దంత వైద్యుడు బచ్చు క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి కనక రాజశేఖర్, గౌరవాధ్యక్షుడిగా జీవీఎస్ సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారుడిగా సంగీతం రామకృష్ణ సత్యారామ్, మహిళా అధ్యక్షురాలిగా పసుపులేటి మెహర్ సుజాత, ఆర్థిక కార్యదర్శిగా సమయమంతుల సతీష్, సంయుక్త కార్యదర్శిగా నాగేంద్ర, ప్రచార కార్యదర్శిగా సమయమంతుల గణేష్, కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శిగా కుప్పాల రాజ, మహిళా ప్రధాన కార్యదర్శిగా కళాశ్రీ మౌనిక, సాంకేతిక సలహాదారుగా కొసనా ఉమాశంకర్, కార్యదర్శులుగా ఇంజరపు లక్ష్మి, కట్టా బుజ్జి, ఉపాధ్యక్షులుగా పలివెల ప్రసాద్, కె.ధనలక్ష్మి ఎంపికయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ‘పెరుగుతున్న సాంకేతికత–తగ్గుతున్న ఉపాధి అవకాశాలు’ అనే అంశాలపై సమగ్రంగా వివరించారు. పర్యావరణ ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధమైన చర్యల అవసరాన్ని సూచించారు. మూఢనమ్మకాల నిర్మూలన, సాంకేతిక ఆధారిత జీవన విధానాల ప్రసారం వంటి అంశాలపై వక్తలు విలువైన అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ప్రజా క్షేత్రంలో కూటమికి గుణపాఠం తప్పదు

కాజులూరు: కూటమి నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ అబద్ధాలతో ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని ప్రజా క్షేత్రంలో త్వరలో వారికి గుణపాఠం తప్పదని వైఎస్సార్ సీపీ యువజన విభాగం కోనసీమ జిల్లా అధ్యక్షుడు, పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. మండలంలోని కోలంకకు చెందిన దాకమూరి నాగరాజు (22) రెండు రోజులక్రితం బైక్‌పై వెళుతూ ఉప్పుమిల్లి గొప్పిరేవు వంతెన వద్ద బైక్ అదుపుతప్పి వంతెనపై నుంచి టేకి డ్రెయిన్‌లో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సూర్యప్రకాశ్, మండల పార్టీ అధ్యక్షుడు పిల్లి కృష్ణమూర్తి తదితర నాయకులు దాకమూరి నాగరాజు తల్లిదండ్రులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఆయన కార్యకర్తలను కలుసుకుని ప్రజా సమస్యలపై చర్చించారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు


మండపేటలోని షాపులో తనిఖీ చేస్తున్న పోలీసులు

కపిలేశ్వరపురం (మండపేట): మత్తు పదార్థాలను విక్రయించినా, కలిగి ఉన్నా చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని మండపేట పట్టణ పోలీసులు హెచ్చరించారు. పట్టణ సీఐ డి.సురేష్ ఆదేశాలపై పట్టణ పోలీసులు మంగళవారం వ్యాపార దుకాణాలపై దాడులు చేశారు. మత్తు పదార్థాలు, గుట్కా, సిగరెట్ అమ్మకాలపై తనిఖీ చేశారు. పాఠశాలలు, ఆలయాలకు 100 మీటర్లు దూరంలోని షాపులను తనిఖీ చేయగా సిగరెట్, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని షాపు నిర్వాహకుల నుంచి జరిమానా వసూలు చేశారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నల్లూరులో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్టు విద్యుత్ శాఖ రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు మంగళవారం తెలిపారు. అంగర సబ్ స్టేషన్‌లో ఆర్‌డీఎస్ఎస్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ తెలిపారు.

సమన్వయంతో సత్ఫలితాన్ని సాధించాం

- మున్సిపల్ చైర్ పర్సన్ దుర్గారాణి

కపిలేశ్వరపురం (మండపేట): పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర విభాగాల్లో అందిస్తున్న సేవలకు ఐవీఆర్ఎస్ సర్వే ఆధారంగా మండపేట మున్సిపాలిటీకి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం, పట్టణ ప్రజల సహకారంతో సాధించిన సత్ఫలితంగా తాను భావిస్తున్నానన్నారు. తన హయాంలోని 77 మున్సిపాలిటీల్లో మండపేట మున్సిపాలిటీకి ప్రథమ స్థానం దక్కడం తన జీవితంలో అత్యంత ఆనందాన్నిచ్చే గుర్తింపు అన్నారు. పట్టణ పారిశుధ్యాన్ని నిరంతరం పరిరక్షిస్తున్న పారిశుధ్య కార్మికుల కృషి ఎంతగానో ప్రశంసించతగినదని దుర్గారాణి అన్నారు. మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, టౌన్ ప్లానింగ్ విభాగం, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరి భాగస్వామ్యమూ ఈ గుర్తింపులో ఉందన్నారు. కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో దుర్గారాణికి సహ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు చెప్పారు. కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, మాజీ పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కౌన్సిల్ హయాంలో రాష్ట్రస్థాయి గుర్తింపు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీలం దుర్గ, షేక్ అలీఖాన్ బాబా, ఎర్రగుంట అయ్యప్ప, సాధనాల శివ భగవాన్, పేరూరి మాధవి, కొమ్మోజు నాగేశ్వరరావు, బలుసుపాటి సూర్యకుమారి, కనికెళ్ల ప్రసాద్, కనికెళ్ల పల్లవి, పాలమాల సత్తిబాబు పాల్గొన్నారు.


మండపేటలో చైర్‌పర్సన్ దుర్గారాణిని సత్కరిస్తున్న సహ ప్రజాప్రతినిధులు, నాయకులు

బాలికల అదృశ్యం కేసు పరిష్కారం

కపిలేశ్వరపురం (మండపేట): ఇద్దరు బాలికల అదృశ్యంపై సోమవారం కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును వేగవంతంగా పరిష్కరించినట్టు రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ తెలిపారు. మండపేట రూరల్ సీఐ కార్యాలయంలో ట్రైనీ డీఎస్పీ పి.ప్రదీప్తి, సీఐ పి.దొరరాజుతో కలిసి మంగళవారం కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల ఇద్దరు బాలికలు 8వ తరగతి చదువుతున్నారు. సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన బాలికలు పాఠశాలకు చేరకపోవడంతో ఉపాధ్యాయుల ద్వారా సమాచారం అందుకున్న తల్లిదండ్రులు గాలించినా ఫలితం లేకపోవడంతో రాత్రి 8 గంటలకు అంగర పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలతో డీఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో సాంకేతిక బృందం సహకారంతో బాలికల కోసం విస్తృతంగా గాలించారు. కాకినాడ- తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో బాలికలు ప్రయాణిస్తున్నట్టు తెలుసుకుని జీఆర్పీ,ఆర్పీఎఫ్ బృందాలు వెతికాయి. ఒంగోలు వద్ద రైలులో బాలికలను గుర్తించి వారిని తీసుకువచ్చి రాత్రి 12 గంటల సమయంలో తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.


మండపేటలో అదృశ్యం కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రఘువీర్

రైతులు విత్తనశుద్ధి చేసుకోవాలి

రామచంద్రపురం రూరల్: ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు నారుమడులకు విత్తనాలు వేసుకునే ముందు విత్తనశుద్ధి చేసుకోవాలని రామచంద్రపురం వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.నాగకుమార్, ఏవో టీవీఆర్ మణిదీప్ సూచించారు. మండలంలోని నెలపర్తిపాడులో పొలం పిలుస్తోందిలో వారు పాల్గొన్నారు. విత్తనశుద్ధి వల్ల నేల ద్వారా, విత్తనాల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.